
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 4 డిసెంబరు 2024


## స్పోర్ట్స్ హాస్టల్లు పునరుద్ధరణకు చర్యలు

**: స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి**

**పాడిపంటల్లాగానే ప్రభుత్వ పథకాలు ఇంటింటికి వస్తున్నాయి**

**: టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి**

**ఇందిరా మహిళా శక్తి పథకం కింద 8 గ్రూపులకు రెండు కోట్ల పాయలు**

**: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**







మిగతా 8లో

## రైతులు భూమి ఇవ్వడం శుభపరిణామం

**: జిల్లా కలెక్టర్ మను చౌదరి**



మిగతా 5లో

## సివిల్స్ లో అలిండియా మొదటి ర్యాంకర్ దివ్యంగురాలే :కలెక్టర్



కల్పించేందుకు న్యాయ సేవా సహాయ సహకారాలు అందిస్తాం: సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్

- ఆత్మస్థైర్యంతో వికలాంగులు అన్ని రంగాల్లో ముందుండాలి అడిషనల్ ఎస్పీ మహేందర్
- ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



- దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు కలెక్టర్
- దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- వికలాంగులకు సమాన న్యాయం సమాన ఉద్యోగ అవకాశాలు

మిగతా 8లో

## భాజపా హిందుత్వ రాజకీయాలు మానుకోవాలి, బహిరంగ చర్చకు మేము సిద్ధం నువ్వు సిద్ధమా..

# పంజా విజయ్ కు సవాల్ : సమావేశం ద్వారా హెచ్చరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



రామాయంపేట మేజర్ న్యూస్ : భాజపా హిందుత్వ రాజకీయాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జిట్టి మారుతి మజి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అమర్ సేనా రెడ్డి విమర్శించారు. మంగళవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిజెపి పార్టీ నాయకులు ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కని భాజపా అభ్యర్థి పంజా విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీని, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ ను విమర్శించడం సిగ్గుచేటని, ఐదు సంవత్సరాలు నిజాంపేట జెడ్పిటిసిగా అవకాశం ఇస్తే అభివృద్ధిపై దృష్టి పెట్టని నీవు, అతి చిన్న వయసులోనే ప్రజల మన్ననాలు పొంది ఎం ఎస్ ఎస్ ఓ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావ్ ను విమర్శించడం ఏమిటా అని ఎద్దేవా చేశారు. అలాగే గతంలో ఎన్నడూ లేని విధంగా మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల తో పాటు ఇంటిగ్రేటెడ్ కళాశాల మంజూరు చేసిన ఘనత మైనంపల్లి రోహిత్ రావుకి దక్కిందన్నారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చి 11 ఏళ్ల బిజెపి పాలనలో తెలంగాణ నుండి తీసుకుంది ఎంత ఇచ్చింది ఎంతో మీదకు తెచ్చింది ఏంతో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మెదక్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఉరువలేక మసిపూస్తున్నాడని పంజా విజయ్ కుమార్ పై ఘాటుగా విమర్శించారు. అలాగే మెదక్ నియోజకవర్గంతో పాటు నిజాంపేట మండలంలో నీటి సుమారు 500 బోర్లు వెహించి నీటి సమస్య లేకుండా చేసిన ఘనత మైనంపల్లికే దక్కిందని, ఇందుకు బహిరంగ చర్చకు ఎంఎస్ఎస్ఓ నాయకులు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు ముత్యంరెడ్డి సత్యనారాయణరెడ్డి పంజ మహేందర్ నసీరుద్దీన్, సత్యనారాయణ, యెల్దుర్తి వెంకట్ గౌడ్ వై వెంకటేశం తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

# సిద్దిపేట డీఈఓ ఈ. శ్రీనివాస్ రెడ్డి



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాలలో పలు పాఠశాలలో ఆకస్మిక తనిఖీ.దివ్యాంగుల అంతర్జాతీయ దినోత్సవంలో పాల్గొన్న డిఇఓ చేర్యాల విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని సిద్దిపేట డీఈవో ఈ . శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని భవిత సెంటర్ లో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన వికలాంగులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

వికలాంగులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా జీవించాలని అన్నారు. అనంతరం చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల మోడల్ స్కూల్, చేర్యాలలోని కస్తూర్బ గాంధీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పలు రకాల సూచనలు చేశారు. ఆయన వెంట చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ

# : మున్సిపల్ కమిషనర్ కె రమేష్ కుమార్

దుబ్బాక అర్సి సూర్య మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశాల మేరకు దుబ్బాక మున్సిపాలిటీ చైర్ పర్సన్ గన్నే వనిత ఆధ్వర్యంలో మంగళవారం పురపాలిక కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ కె. రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు పురపాలిక కార్యాలయం నుంచి గాంధీ రోడ్డు పోస్ట్ ఆఫీస్ రోడ్డు లాల్ బహదూర్ శాస్త్రి రోడ్డు మీదుగా స్థానిక బస్టాండ్ వరకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో 45 మంది పారిశుద్ధ్య కార్మికులకు విధుల్లో భాగంగా వేసుకునే ఆఫ్రాన్, స్వెటర్ మంకీ క్యాప్లతో కూడిన సేఫ్టీ కిట్లను అందజేసి శాలువాతో సత్కరించామన్నారు.




అనంతరం వారికి తిమ్మాపూర్ పీహెచ్సీ ఆధ్వర్యంలో వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దానితోపాటు మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు స్ట్రీట్ వెండర్ వ్యాపారులకు బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత కార్యాలయం ఆవరణలో మెప్మా మహిళలచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, రంగవల్లికల పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు గడ్డపోతారంలో మెడికల్ క్యాంప్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని గడ్డపోతారం, కిష్టయ్య పల్లి, అలీనగర్ గ్రామాల ప్రజలకు నేడు గడ్డపోతారం గ్రామపంచాయతీ ఆవరణలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు క్యాంపు కొనసాగుతుందన్నారు. నిపుణులైన వైద్యులు జనరల్ మెడిసిన్ మధుమేహం, కంటి సంరక్షణ, కార్డియాలజీ, పల్మనాలజీ, క్యాన్సర్, మోకాళ్ళ కీళ్ల నొప్పులు, వంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. పారిశ్రామిక వాడలోని పేద ప్రజలు ఈ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆలయ స్థలాన్ని కబ్జా నుంచి కాపాడండి

## ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ ప్రెసిడెంట్ ఎండి సోహెల్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 284లో గల వెంకటేశ్వర స్వామి టెంపుల్ కు కేటాయించిన స్థలం కబ్జాకు గురైందని పటాన్చెరువు నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ ఎండి సోహెల్ ఖాన్ అన్నారు. గతంలో ఈ స్థలాన్ని వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కేటాయించడం జరిగిందని, కాగా కొందరు వ్యక్తులు ఆలయ భూములను కబ్జా చేసి గతంలోనే ఇంటి నిర్మాణం చేశారన్నారు. కాగా ఇటీవల నిర్మాణాన్ని తొలగించడంతో మరోసారి కబ్జాకు గురైన విషయం బయటపడింది అన్నారు. ఇంటి నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారాన్ని అధికారులు విచారించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకొని ఆలయ భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

## కొన సాగుతున్న ధర్మ సమాజ్ రిలే నిరాహార దీక్షలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: ప్రభుత్వాలు మారినా పేదవాడి స్థితిగతులు మారలేదని ఆందోళన వ్యక్తం చేశారు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజు. ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ ధర్నా చౌక్ లో మంగళవారం రెండవ రోజు రిలే నిరాహారదీక్షలు కొనసాగించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్ మాట్లాడుతూ విద్యా,వైద్యం,ఉపాధి,ఇల్లు,భూమి పేద ప్రజలకు ప్రభుత్వమే ఉచితంగా అందిచాలని ఈ ఐదు డిమాండ్ల సాధన కోసం రీలే నిరాహార దీక్ష ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టినట్టు తెలిపారు. ఈ రిలే నిరాహారదీక్షకు బీసీ సంఘాలతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు అంజాగౌడ్,డా. అందె కృష్ణ ,రోమాల బాబు,మొగిలి భిక్షపతిలు సంఘీభావం తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ల రవిబాబు,నాయకురాలు బిట్ల జ్యోతి,జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు. జిల్లా నాయకులు ఎల్లన్న,సతీష్,అంజిబాబు,అనిల్,కనక మల్లేశం,డిఎస్ యూ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి లింగాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : వైకల్యంతో ఎన్నో అవరోధాలను కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ మనందరికీ స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులకు చేయితోనిద్దామని ఎంఈఓ బి.సత్తయ్య మరియు తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని కుకునూరు పల్లి మండల వివిధ పాఠశాలలో నుండి దివ్యాంగ విద్యార్థులు ఇరువై ఐదు మంది పాల్గొన్నారు.
మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఈకార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. పిల్లలను ఎవరు కూడా చిన్నచూపు చూడకూడదని వారికి సమాన అవకాశాలు ఇవ్వాలని మనో ధైర్యాన్ని కల్పించడం మన అందరి బాధ్యత. దివ్యాంగ విద్యార్థులకు అర్హత వారికి సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ పెన్షన్ కూడా ఇప్పించే ప్రయత్నం చేస్తామన్నారు.
దివ్యాంగ విద్యార్థులకు క్రీడలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఎంఓ భాస్కర్, జిల్లా దివ్యాంగుల కార్యదర్శి సాయిలు, లకుడారం ప్రధానోపాధ్యాయుడు జానకి రెడ్డి ,మంగోల్ ప్రధాన ఉపాధ్యాయుడు ఆచార్య, స్పెషల్ టీచర్ ప్రశాంత్, ప్రియాంక చోప్రా, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




# సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నిక




మద్దూర్/మేజర్ న్యూస్: డిసెంబర్ 1,2వ తేదీలలో గజ్వేల్ పట్టణంలో సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగాయి. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో ప్రజా పోరాటాలు ప్రజా సమస్యలపై చేసిన అనేక ఉద్యమాలపై సమీక్షలు నిర్వహించారు. రాబోవు మూడు సంవత్సరాలలో అన్ని రంగాలలో ఉన్న సమస్యలపై ప్రజా పోరాటాలకు రూపకల్పన చేసుకుని జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మద్దూరు మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన ఆలేటి యాదగిరిని తిరిగి మూడవసారి జిల్లా కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజల కోసం తాను చేసిన పోరాటాలను గుర్తించి తమపై నమ్మకంతో తిరిగి మూడవసారి జిల్లా కమిటీ సభ్యునిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఐపీఎస్ అధికారిని కలిసిన లెక్చరర్లు



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పలువులు లెక్చరర్లు నూతన ఐపీఎస్ అధికారి ధీరజ్ రెడ్డిని మంగళవారం కలిశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతంలో ప్రిన్సిపాల్ గా పనిచేసిన సత్యనారాయణ రెడ్డి కుమారుడు ఇటీవల సివిల్ సర్వీస్ లో ర్యాంకు సాధించి ఐపీఎస్ అధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన రామాయంపేట పట్టణానికి వచ్చారు. మర్యాదపూర్వకంగా కళాశాలకు చెందిన లెక్చరర్లు బాల ప్రకాష్, బాబురావు, అశోక్ గౌడ్ ఆయన్ను కలిసి అభినందించారు. తమ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేసిన సత్యనారాయణ రెడ్డి కుమారుడు ఐపీఎస్ అధికారి కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# శ్రీకాంతాచారికి ఘన నివాళులు



కొండపాక మేజర్ న్యూస్ : పూరి దశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ కొరకు తన ప్రాణాన్ని త్యాగం చేసి అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి కి మంగళవారం కొండపాక మండల కేంద్రంలో ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అంబటిపల్లి బాలచంద్ర గౌడ్ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ పోరాటానికి దారి చూపిన శ్రీకాంత్ చారి అగ్నికి హోహుతి అవుతూ జై తెలంగాణ అంటూ దిక్కులు పిక్కటిల్లేల నినదించిన పోరాటయోధుడు తెలంగాణ కోసం తన ప్రాణ త్యాగం చేసి ఉద్యమానికి ఆయువు పోసిన అమరుడు శ్రీకాంత్ చారి అని ఆయన పేర్కొన్నారు తెలంగాణ కోసం తన ప్రాణ త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బుద్ధుల రామకృష్ణయ్య బిక్షపతి బాల నర్స్ యాదవ్ కనకరాజు రమేష్ నవీన్ శేఖర్ రవి శ్రీరామ్ సంతు భాను తదితరులు పాల్గొన్నారు.

# 102 వాహనం బాలింతలకు ఒక వరం




కంగ్టి మేజర్ న్యూస్:అమ్మకు ఆత్మీయతతో బిడ్డకు ప్రేమతో.... అనే నినాదంతో ప్రారంభించినటువంటి 102 వాహనం బాలింతల పాలిట వరంల కల్పించిన గత ప్రభుత్వం ఎంతోమంది బాలింతలకు రవాణా సౌకర్యానికి ఉపయోగించుకుంటున్నారు. 102 వాహనంలో పైసా ఖర్చు లేకుండా ఉచితంగా సేవ చేస్తూ బాలింతలను ప్రతిరోజు వారి వారి గ్రామాలకు వెళ్లి తీసుకొని వచ్చి హాస్పిటల్లో చెకప్ చేయించి మళ్లీ తిరిగి వారి వారి గమ్యాలకు చేరుస్తూ 102 బాలింతలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రైవేటు వాహనాలు ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్న పేదలకి వరంలా సమకూర్చిన 102 వాహనాలు గర్భిణీ స్త్రీలకు




ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. తల్లి బిడ్డలను వారి ఇంటికి తీసుకెళ్లడానికి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి డబ్బులు పెట్టుకోలేని పేదలు ఎంతగానో ఉపయోగించుకుంటున్నారు. గర్భం దాల్చిన మొదటి నెల నుండి వారి గ్రామాల్లో ఉన్నటువంటి ఆశా కార్యకర్తల ద్వారా కంగ్టి మండల ఆసుపత్రికి తీసుకువచ్చి రక్త పరీక్షలు చెకప్ లు చేపించి వారి వారి గ్రామాలలో వదిలిపెట్టడం జరుగుతుంది. ఇంకా ఎక్కువగా 102 సేవలను ఉపయోగించుకోవాలని డాక్టర్లు కోరుతున్నారు.ఈ సందర్భంగా పైలెట్ ఎస్ అజయ్ కుమార్, సాయిలు లను డాక్టర్ నాగమణి అభినందించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో రామ్మోహన్



మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని అర్జున్ పట్ల గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని ఎంపీడీవో రామ్మోహన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం కరెంటు సదుపాయం తదితర సౌకర్యాలపై ఆరా తీసినట్లు తెలిపారు. సౌకర్యాల లేని కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఆదేశించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మధ్యాహ్నం భోజనం పట్ల నిర్లక్ష్యం వహించకుండా నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వంట నిర్వాహకులకు సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రంజిత్, రాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వాయు కాలుష్యంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

## - చోద్యం చూస్తున్న పీసీబీ యంత్రాంగం

జిన్నారం మేజర్ న్యూస్:వాయు కాలుష్యంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత రెండు రోజులుగా వాతావరణం లో మార్పుల కారణంగా మేఘాలు కమ్ముకోవడంతో ఇదే అదునుగా పరిశ్రమల యాజమాన్యాలు యదేచ్ఛగా వాతావరణం లోకి విషవాయువులను విడుదల చేశారు.దీంతో బొల్లారం పారిశ్రామిక వాడలోని పలు కాలనీలోకి విష వాయువులు విస్తరించి శ్వాస పీల్చుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ఘాటైన వాసనలు ముక్కుపుటలను అదిరేలా చేస్తున్నాయి. గత కొద్ది రోజులుగా పరిశ్రమల యాజమాన్యాలు పొగ గొట్టాల ద్వారా రసాయన వాయువులను వాతావరణం లోకి విడుదల చేస్తుండడం పరిపాటిగా మారింది.ఈ విషయంపై పిసిబి అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం పై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజల ఆరోగ్యాలను వాయు కాలుష్యంతో దెబ్బతీస్తున్న పరిశ్రమలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బొల్లారం పారిశ్రామికవాడ ప్రజలు కోరుతున్నారు.



# మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఉద్యమకారుడు శ్రీకాంత చారి

## ఆ మహనీయుడు బలి దానంతోనే ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం: డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులుది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని నారాయణఖేడ్ ఆర్టీసీ బస్టాండ్ ముందు శ్రీకాంత్ చారి విగ్రహంనీకి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు ఆనాడు ఆ మహనీయుడు ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని



కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేగం కన్నా- ప్రాణం మిన్న

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య (శుభోదయ) స్కూల్ విద్యార్థులు మంగళవారం నాడు ట్రాఫిక్ నిబంధన పట్ల అవగాహన కల్పిస్తూ గాంధీ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు ప్లాకార్డ్లతో ర్యాలీ నిర్వహించారు , చౌరస్తా లో విద్యార్థులు వాహనాలను ఆపి, వాహనదారులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక ప్రదర్శన, నినాదాలు చేశారు, ఈ కార్యక్రమానికి స్థానిక సీఐ గారు, ఎస్సై గారు అనుమతిస్తూ, ముఖ్యఅతిదులు గా పాల్గొని, కార్యక్రమన్ని విజయవంతం చేసి, ప్రజలకు,వాహనదారులకు, విద్యార్థులకు రోడ్ల నిబంధనల పట్ల అవగాహన కల్పించారు, మైనర్లు వాహనాలు నడప రాదని విద్యార్థులకు, వాహనదారులకు సూచించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ప్రతి ఒక నెలకి ఒక సామాజిక కార్యక్రమాన్ని అందీస్తూ, విద్యార్థులకు కేవలం విద్యను బోధించడమే కాకుండా ఇటువంటి సామాజిక కార్యక్రమాలను పిల్లల చేత నిర్వహించి వారికి సమాజం పట్ల ఉన్నటువంటి




బాధ్యతను గుర్తు చేస్తుందని వివరించారు వాహనదారులు, త్వరగా గమ్యాన్ని చేరుకోవాలని అతివేగంతో మరియు మద్యం సేవించి వాహనాలను నడిపి సందర్భాల్లో వారు విలువైన ప్రాణాలు కోల్పోవడం కాకుండా వారి కుటుంబం కూడా జీవనాభివృద్ధి కోల్పోతుందని ప్రమాదాల పట్ల గుర్తించాలని చెప్పారు ఇటువంటి మంచి కార్యక్రమానికి పోలీస్ శాఖ అనుమతి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్య సంస్థల చైర్మన్ మళ్ళెంపటీ శ్రీధర్- శ్రీవిద్య, %ూ+వీ% మధు సుధన్ రెడ్డి , కోఆర్డినేటర్ రాంబాబు చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు, విద్యర్థులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి గూడూరి బాలరాజు సేవలు అభినందనీయం : ప్రధానోపాధ్యాయులు కిషన్



చేర్యాల మేజర్ న్యూస్: సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఉపాధ్యాయులు, ఘనంగా, అంగరంగ వైభవంగా మాజీ తాజా ఎంపిటిసి గూడూరి బాలరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిషన్ మాట్లాడుతూ ఎంపిటిసి బాలరాజు సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలం తుర్కాపల్లి గ్రామానికి చెందిన అవుసాలి పందరి తండ్రి శంకరప్ప గారికి 30,000 రూపాయలు మరియు నిరుడి అఖిల భర్త నిరుడి ప్రవీణ్ కి 23,500 రూపాయల వారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు వారి ఇంటికి వెళ్లి మంగళవారం అందజేసిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల తాజా మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ తుర్కాపల్లి తాజా మాజీ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మాల్గొండా,తుర్కపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య గారు ,గ్రామ ప్రముఖుడు అనంతరావు దేశ్ముఖ్ యూత్ అధ్యక్షులు తుకారం ముదిరాజ్ ,విద్యాకమిటీ చైర్మన్ విఠల్ గౌడ్,తాజా మాజీ వార్డ్ నెంబర్స్ అశోక్ గౌడ్, బాకం వీరారెడ్డి, ఊరటి పందరి.చాకలి జ్ఞానేశ్వర్, నిరుడి ప్రకాష్ ఎల్లా గౌడ్ , మల్ల గౌడ్, విట్టల్ గౌడ్, అవసలి ప్రభాకర్, ప్రవీణ్ కుమార్. గోవిందు ఎల్లయ్య, సాదత్ అలీ, కుమ్మరి నర్సింలు శంకర్ తదితరులు ఉన్నారు.ద

# కస్తూరిబా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో మంగళవారం డీఈవో వెంకటేశ్వర్లు పర్యటించారు.ఈ సందర్భంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులతోపాటు, మరుగుదొడ్లు, వంటశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణపై నెలకొన్న సమస్యలను విద్యాధికారికి వివరించారు.వారం రోజుల్లో మరుగుదొడ్ల మరమతులకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యా బోధనపై ఉపాధ్యాయ బృందంతో సమీక్ష నిర్వహించారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం మండల వనరుల కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంఈఓ కుమారస్వామి, కాంప్లెక్స్ హెచ్ఎంలు మృదుల, విజయ్ కుమార్, ఎస్ ఓ కవిత, ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, సిఆర్పి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంబరంగా ప్రజాపాలన దినోత్సవాలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దినోత్సవాల వేడుకల్లో భాగంగా సిద్దిపేట పట్టణంలో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ మంగళవారం పలు కార్యక్రమాలను చేపట్టారు.ఉదయం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రెండు కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించారు.ఈ పరుగుపందెంలో విద్యార్థులు, యువత,మార్నింగ్ వాకర్స్, మున్సిపల్ సిబ్బంది సైతం పాల్గొన్నారు.పరుగు పందెంలో గమ్య స్థానం చేరిన మొదటి ముగ్గురిని అభినందించారు కమీషనర్.అనంతరం మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించారు./ పరిశుభ్రత పట్ల కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు,విద్యుత్తు, నీటి సరఫరా లైన్ మెన్ లకు సిబ్బంది అందరికీ %ాఎ% ప్రసాద్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్నటువంటి చెత్త కుప్పలను తొలగించి ఆ ప్రాంతంలో మరోసారి ఎవరు కూడా చెత్త వేయకుండా ఉండడానికి అవగాహన కలిగేలా రంగురంగుల ముగ్గులను వేసి మొక్కలను నాటించారు. పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్నటువంటి పారిశుద్ధ్య కార్మికుల్లో ఆరు నెలలుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా విధులు నిర్వహిస్తూ పట్టణ పరిశుభ్రతకు కృషి చేసినటువంటి ఆరుగురు కార్మికులకు



సన్మానించారు. అంతేకాకుండా కార్మికులందరికీ బట్టలు,చీరలు, ఆప్రాన్,సురక్షిత బూట్లు,కొబ్బరి నూనె,సబ్బులు, మాస్కులు ,గ్లౌజులు ,చీపురులను అందజేశారు.పట్టణ మెప్మా మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల పంపిణీ పిఎం స్వనిధి వీధి వ్యాపారాలకు రుణాల పంపిణీ, దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు రుణాలు పంపిణీ చేశారు.సిద్దిపేట పురపాలక సంఘంలో స్వచ్ఛత హీ సేవ - 2024 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పొడి చెత్త సేకరణలో అత్యధిక ప్రతిభ కనబరిచిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో హేమలత కంపోస్టు డెవలప్మెంట్ ఆఫీసర్,మున్సిపల్ అన్ని విభాగాలు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు భూమి ఇవ్వడం శుభపరిణామం

## : జిల్లా కలెక్టర్ మను చౌదరి





సిద్ధిపేట మేజర్ న్యూస్ : సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లాలో రీజనల్ రింగ్ రోడ్డు వలన భూమి కోల్పోతున్న ఆయా గ్రామాల రైతులతో జిల్లా కలెక్టర్ మను చౌదరి మంగళ వారం రోజున సమావేశం నిర్వహించారు. భూమే ఆధారంగా వ్యవసాయమే బతుకుదెరువుగా జీవనం సాగిస్తున్నామని అలాంటి భూమిని రిజనల్ రింగ్ రోడ్డు కు తీసుకోవడం అత్యంత బాదకరమైనను ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఇవ్వడానికి సుముఖంగా నే ఉన్నా నష్ట పరిహారం విషయంలో ప్రత్యేక చొరవ చూపించి బహిరంగ మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న ధరను ఆయా గ్రామాల వారిగా తెలుపుతు దానికనుగుణంగా తగినంత మొత్తంలో నష్టపరిహారం లేదా ల్యాండ్ పూలింగ్ లో మాదిరి అక్కడే రోడ్డు వెంబడి కొంత స్థలం అయిన ఇప్పించగలరని ఆయా గ్రామ రైతులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం గుండా రీజనల్ రింగ్ రోడ్డు వెళ్తున్నందున ఈ ప్రాంత అభివృద్ధి కోసం భూమిని ఇవ్వడానికి ఒప్పుకోవడం శుభపరిణామనీ అన్నారు.ఆయా గ్రామాల్లో భూమి వ్యాల్యూ ను తెలిపిన వాటిని పూర్తిగా నోట్ చేసుకుని దీనిని రాష్ట్ర స్థాయి అధికారులకు పంపించి అందరికి న్యాయం చేయడానికి నా వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ల్యాండ్ పూలింగ్ గుర్చి కూడా అధికారులతో చర్చిస్తానని తెలిపారు.

# వరి మొదళ్లను కాల్చరాదు : మండల వ్యవసాయ అధికారి మల్లేశం



మిరుదొడ్డి, మేజర్ న్యూస్: రైతులు వరి పంట కోసిన తర్వాత వరి మొదళ్ళను కాలబెట్టకూడదని మండల వ్యవసాయ అధికారి మల్లేశం అన్నారు. మంగళ వారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరి మొదల్లను కాల్చడం పెద్ద తప్పిదమనీ తెలిపారు.వరి మొదళ్లను కాలబెట్టడం వలన, భూమిలో ఉండే వివిధ రకాల కోట్లనుకోట్ల సూక్ష్మజీవులు, కాలిపోయి నశించబడతాయన్నారు.ఈ కోటానుకోట సూక్ష్మజీవులు, భూమిని సారవంతం చేయుటలో తోడ్పడతాయను సూచించారు.మొక్కలకు అన్ని రకాల పోషక పదార్థాలు అందించడంలో, తోడ్పడతాయన్నారు.మొక్కల వ్యర్థాలు మరియు సేంద్రియ పదార్థాలు భూమి లో కుళ్ళుటకు కు తోడ్పడుతాయనీ చెప్పారు. భూమిలో ఉదజన సూచిక తటస్థంగా ఉంచి అన్ని రకాల పంటలు పండుటకు తోడ్పడతాయనీ తెలిపారు.భూమిని గుల్లగా మర్చి,నీరు మరియు గాలి పట్టి ఉంచి మొక్కలకు అందిస్తాయన్నారు. రసాయన ఏరువులు భూమిలో వేసినప్పుడు,, అవి మొక్క తీసుకునే రూపంలో మార్చుటకు ఈ సూక్ష్మజీవులు తోడ్పడతాయనీ తెలిపారు. నేలలు చౌడు భూములు కాకుండా ఈ సూక్ష్మజీవులు కాపాడుతాయనీ అన్నారు. ఈ సూక్ష్మజీవులు పంటపై చీడపీడలు రాకుండా కాపాడతాయన్నారు. ఒకసారి వరి పొలాన్ని కాలబెడితే, వ్యవసాయం పాతిక సంవత్సరాలు వెనుక పోతుందనే విషయాన్ని రైతులు తెలుసుకోవాలన్నారు. వరి మొదల్లు కాల్చుకుంటే చివరకు నేలలు, పంటలు పండించరాకుండా నిస్సారమైపోతాయన్నారు. వరి కొయ్యలు కాల్చకుండా ఎకరాకి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పెట్ చల్లి వరి కొయ్యలను కుళ్ళింప చేయడం ద్వారా సేంద్రియ ఎరువుగా మారుతుందన్నారు. మంచి చేసే సూక్ష్మజీవులను, కాలబెట్టుకొని చంపవద్దని వాటిని సాదుకోవాలని సూచించారు.

# ఆశాలకు లెప్రసి పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించాలి



దుబ్బాక ఆర్సి సూర్య మేజర్ న్యూస్: జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ కు సీఐటీయూ ఆద్వర్యంలో ఆశ వర్కర్లు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆషా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు సి హెచ్ భాగ్యలక్ష్మీ మట్లాడుతూ డిసెంబర్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో లెప్రసి సర్వే చేయాలని ఆశాలకు జిల్లా అధికారులు చెప్తున్నారని వెంటనే లెప్రసీ సర్వే కోసం ట్రైనింగ్లు ప్రారంభించారని తెలిపారు.ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని లెప్రసి పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 2023లో సగం జిల్లాలకు 2024లో మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఆశాలు చేసిన లెప్రసి సర్వే డబ్బులు 2024లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఆశాలకు చెల్లించలేదని.ఈ అంశం పైన కమీషనర్ ఆఫీస్లో సంబంధిత అధికారులను మా యూనియన్ ఆధ్వర్యంలో కలిసినప్పుడు లెప్రసి 2 సంవత్సరాల సర్వే డబ్బులు మేము రిలీజ్ చేసి చాలా కాలమైందని సర్వేకు ముందే ఈ బడ్జెట్ మేము రిలీజ్ చేస్తున్నామని తెలియజేస్తూ మాకు బడ్జెట్ వివరాలతో కూడిన సంబంధిత ప్రొసీడింగ్ ఆర్డర్స్ అందజేశారని ఈ ఆర్డర్ కాపీలు తీసుకొని అన్ని జిల్లాల్లో మా నాయకత్వం జిల్లా డి ఎం హెచ్ ఓ అధికారులను కలిసి పెండింగ్ లెప్రసి సర్వే డబ్బులు చెల్లించాలని కోరారు. దీని పైన జిల్లా అధికారులు స్పందిస్తూ మాకు పై నుండి డబ్బులు రాలేదని ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చినంత మాత్రాన డబ్బులు ఇచ్చినట్టు కాదని అంటున్నారని ఈ అంశాన్ని రాష్ట్రస్థాయిలో సంబంధిత అధికారులకు తెలియజేశాము. అయినా రాష్ట్ర అధికారులు స్పందిస్తూ జిల్లా అధికారులు చెబుతున్నది. కరెక్ట్ కాదని మేము పంపించింది వాస్తవమని అంటున్నారు.ఈ రెండింటి మధ్య రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు గందరగోళానికి గురవుతున్నారని విమర్శించారు.పైగా రెండు సంవత్సరాల నుండి చేసిన లెప్రసి సర్వే 2024లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాక ఆశాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సంవత్సరాల తరబడి చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తూ ఇప్పుడు మళ్లీ కొత్తగా లెప్రసి సర్వే చేయాలని ఒత్తిడి చేయడం ఎంతవరకు న్యాయమని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై అంశాలు పరిశీలించి వెంటనే పరిష్కారం కోసం కృషి చేయాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆషా వర్కర్లు శారద,మణెమ్మ,స్వరూప చంద్రకళ సంతోష రేణుక అనిత విజయ నాగరాణి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

మద్దూర్ మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న నర్సింగ్ అతిథి అధ్యాపకురాలి పోస్టుకు అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ మద్దూర్ స్పెషల్ ఆఫీసర్ ఎం స్వప్న మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ స్వప్న మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరానికి 2024-25 సంవత్సరం విధులు నిర్వర్తించడానికి అభ్యర్థులు ఈనెల ఏడవ తేదీ లోపు మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. స్థానికులై ఉండి ఎంఎస్సీ నర్సింగ్, బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సంవత్సరం వరకే అధ్యాపకురాలిగా పనిచేయాల్సి ఉంటుందని నెలసరి వేతనం 23 వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. దీనిని మెరిట్ డెమో ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# వాడవాడలా ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన విజయోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి,కమిషనర్ మంగతాయారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.అనంతరం పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మురుగు కాలువలు రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున్, ఆర్ వో నర్సింలు, డాక్టర్ నిర్మలారెడ్డి, ఎస్ హెచ్ జి సంఘాల మహిళలు, మున్సిపల్ ఆరోగ్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపాలిటీ శానిటేషన్ వర్కర్స్‌కు ఆరోగ్య పరీక్షలు



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలంలో మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో శానిటేషన్ వర్కర్స్ కు ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగింది. అందరికీ మందులు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. ప్రజా పాలన విజయోత్స వా లను పురస్కరించుకొని వర్కర్స్ అందరికీ హెల్త్ పరీక్షలు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి ఐదవ వార్డ్ కౌన్సిలర్ నరేందర్,మునిసిపల్ కమిషనర్ ఎస్ నాగేందర్ మేనేజర్ ప్రభాకర్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణ వార్డు ఆఫీసర్లు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కళాశాలల్లో ఆగని లైంగిక వేధింపులు

## కళాశాల ఎదుట ఆందోళనకు దిగిన విద్యార్థి సంఘాలు



మియాపూర్,మేజర్ న్యూస్ : విద్యార్థుల పై వేధింపులకు శ్రీ చైతన్య కాలేజీ కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంది. శ్రీ చైతన్య కాలేజీలలో లెక్చరర్ల ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రెండు రోజుల క్రితం మదీనగూడ కాలేజీలో విద్యార్థినుల పట్ల కెమిస్ట్రీ లెక్చరర్ అసభ్యంగా ప్రవర్తించాడు అది మరవక ముందే తాజాగా మదీనాగూడ భారతి భవన్ శ్రీ చైతన్య కాలేజీలో వైస్ ప్రిన్సిపల్ శివ విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు.ఓ వైపు సబ్జెక్ట్ ఒత్తిళ్లు.. మరో వైపు లెక్చర్లల లైంగిక వేధింపులతో విద్యార్థులు ఆర్థాంత రంగా తనువులు చాలిస్తున్నప్పటికీ యాజమాన్యాలు






కండ్లు తెరవడం లేదు. తమ కళాశాలలో ఏం జరుగుతుందో బయటి వ్యక్తులు వచ్చి ఆందోళనలు చేసే వరకు తెలుసుకోలేని పరిస్థితుల్లో ఉన్నాయి. శ్రీచైతన్య కళాశాలల్లో విద్యార్థినీలపై ఉపాధ్యాయుల లైంగిక వేధింపుల ఘటనలు రోజుకు ఒకటి బయటకు వస్తున్నాయి. ఇదే వారంలో మదీనాగూడ లో శ్రీచైతన్య కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించగా, తాజాగా మదీనాగూడలోని భారతి భవన్ శ్రీచైతన్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శివ విద్యార్థినితో అసభ్యకరంగా స్నాప్ చాట్ చాటింగ్ చేసిన సంఘటన చోటు చేసుకుంది. భారతి భవన్ శ్రీచైతన్య డే స్కాలర్ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న శివ కొంత కాలంగా విద్యార్థిణిలకు స్నాప్ చాట్ లో రిక్వెస్టు పంపిస్తూ, అసభ్యకరంగా మెసేజ్లు పంపిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. చాటింగ్ కు సంబంధించిన స్క్రీన్ షాట్ లను సైతం కళాశాల యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులకు అందించారు. అందంగా ఉన్నావు, తెలుపు రంగు డ్రెస్ లో చాలా అందంగా ఉన్నావంటూ విద్యార్థులతో ఫ్లర్టింగ్ దిగినట్లు చాటింగ్లో తెలుస్తుంది. ఇదిలా ఉండగా శివ మెసేజ్ కి రిప్లై ఇవ్వకపోతే విద్యార్థులను అంత బిజీగా ఉన్నావంటూ అడిగి ఇబ్బందులకు గురి చేసేవాడని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు ఎదురవుతున్న ఇబ్బందులపై తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు యాజమాన్యానికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేదంటూ వాపోతున్నారు. విషయం విద్యార్థి సంఘాలకు తెలియడంతో మంగళవారం పలు విద్యార్థి సంఘాలు కళాశాల వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టాయి. వైస్ ప్రిన్సిపాల్ శివను వెంటనే ఉద్యోగంలో నుంచి తీసివేసి, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆందోళనకు దిగారు. ఇదిలా ఉండగా శివను 5 రోజుల క్రితమే వైస్ ప్రిన్సిపాల్ విధుల నుంచి తొలగించామని చెబుతుండగా, నిన్నటి వరకు శివ కాలేజీకి వచ్చాడంటూ విద్యార్థులు తెలిపారు. కళాశాల ఎదుట జరుగుతున్న ఆందోళన సమాచారాన్ని అందుకున్న మియాపూర్ పోలీసులు అక్కడికి చేరుకుని జరిగిన విషయాన్ని తెలుసుకుని, వైస్ ప్రిన్సిపాల్ వేధింపులు విద్యార్థినిలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థి సంఘాలు, విద్యార్థినిలు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించారు.

## హైదరాబాద జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ఏసిబికి సహకరించాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో అవినీతి నిరోధక వారోత్సవాల కరపత్రంను,పోస్టర్‌ను,టోల్ ఫ్రీ నెంబర్‌ను హైదరాబాద్ సిటీ ఏ.సి.బి. డి.ఎస్పీలతోకల్సి జిల్లా కలెక్టర్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవినీతిని తరిమేసి దేశానిన అభివృద్ధిపథంలోకి ముందుకు తీసుకెళ్తామని ఆయన చెప్పారు. జిల్లాలో డిసెంబర్ 3వ తేదినుంచి 9వ తేదివరకు అవినీతి నిరోధక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏవరైనా లంచం అడి గితే ఇవ్వవద్దని,లంచం ఇవ్వాలని అడిగితే ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబ. 1064కు లేదా హైదరాబాద్ సిటీ ఏ.సి.బి. అధికారి ఫోన్ 9154388929,9154388939



అనే నెంబర్‌కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ ఏ.సి.బి. డి.ఎస్పీలు జి. శ్రీధర్,కె. శ్రీనివాస్‌రెడ్డి,ఇన్‌స్పెక్టర్లు పి. రఘునందన్,ఆర్. శివకుమార్,వి. జానకిరామ్‌రెడ్డి,డి. మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : 126 జగద్గిరిగుట్ట డివిజన్ శివానగర్ లో 65 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని గత రెండు పర్యాయాలు కోట్లాది రూపాయల నిధులతో అభివృఎద్ధి పరచామని, అదే అభివృఎద్ధిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో కూడా మరింత అభివృఎద్ధి చేస్తామని అన్నారు. గత పదేళ్ల కాలంలో జరిగిన అభివృఎద్ధి ప్రజల కళ్ళ ముందే ఉందని, ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకులకు ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉంటుంది కనుకే మూడవసారి అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. అలాగే ప్రజల చేత తిరస్కరించబడిన నాయకులు కొందరు తమ వ్యక్తిగత స్వార్థం కోసం, సొంత వ్యాపారాల అభివృా ఎద్ధి కోసం, కుటుంబ వ్యాపార అభివృఎద్ధి కోసం, పార్టీలు మారుతూ నేడు ప్రజల ముందు అసత్య ఆరోపణలు చేస్తూ ప్రేలాపనలు చేస్తున్నార న్నారు. కుత్బుల్లాపూర్ లో గత రెండు పర్యాయాలలో దాదావు 90శాతం పనులు పూర్తి చేసామని ఇంకా ఏమైనా పనులు మిగిలి ఉంటే ప్రణాళిక బద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు బాబు గౌడ్, శశిధర్, బ్రహ్మానంద చారి, జయకృాఎష్ణ, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, అజం, ఆంజనేయులు యాదవ్, కిరణ్, ఖయ్యూం, విఠల్, బండ మహేందర్, శివానగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగరాజుగౌడ్, రాజేశం గౌడ్, విఠల్, వెంకటేశ్వర రెడ్డి, రవీందర్, రాజు, వినయ్, అజార్, తుకారం, వెంకట్ రెడ్డి, మహిళా నాయకురాలు సరస్వతి, శాంత, లక్ష్మి, ఫరానా బేగం, మస్జిద్ ఏ మహమ్మదీయ అధ్యక్షులు అక్బర్, ముర్తుజా, అలీ, మొయిజ్, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీ సెల్-డిజిటల్ కేర్ హబ్‌ను లాంఛనంగా ప్రారంభించిన సైబర్ క్రైమ్ టీమ్ డిసిపి. డి. కవిత






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వరల్డ్ కంప్యూటర్ లటరసీ డేను పురస్కరించుకుని సోమవారం కింగ్ కోఠిలోని సెయింట్ జోసెఫ్స డిగ్రీ,అండ్ పి.జి. కాలేజీలో సైబర్ సెక్యూరిటీ సెల్ "డిజిటల్ కేర్ హబ్"ను నగర సైబర్ క్రైమ్ టీమ్ డి.సి.పి. డి. కవిత ముఖ్య అతిథిగా విచ్చేసి,లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు సైబర్ మోసాలు ,డిజిటల్ సెఫ్టీ,సైబర్ బెదిరింపులు తదితర అంశాలపై ప్రత్యేకంగా ఆమె వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎస్. శ్రీకాంత్,ఆంథోని సగయరాజ, అసోసియేట్ డైరెక్టర్ సీమ సి।కీ, తదితరులు పాల్గొని విద్యార్థిని,విద్యార్థులకు తగిన అవగాహన కల్పించారు.

## దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలి

### పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్ కాలనీలో కమ్యూనిటీ హాల్ లో కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్, వివేకానంద నగర్, కూకట్పల్లి(పార్ట్) డివిజన్ల పరిధిలోని దివ్యాంగుల సాధికారిత కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, మాధవరం రోజాదేవి రంగరావు కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని విభిన్న ప్రతిభావంతులకు( దివ్యాంగులకు) ఉచిత ఉపకరణాలను సహాయ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దివ్యాంగులను సమాజంలో ఎటువంటి వివక్ష లేకుండా చూడాలని, సమానత్వం గా చూడలని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరినీ సమానంగా చూడలని , దివ్యంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని సూచించారు. వారు ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియచేసారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని హైదరాబాద్ మహానగర పాలక సంస్థ సంస్థ అలిమ్కో ఇండియా సంస్థ సమన్వయంతో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న విభిన్న ప్రతిభావంతులకు(దివ్యాంగులకు) ఉచిత ఉపకరణాలను మరియు సహాయ పరికరాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసు తో దివ్యాంగుల కోసం ఎంతగానో కృా ఎషి చేస్తున్నారు అని అన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి ఆసరా ఫించన్ ,ఉచిత సహాయ పరికరాలు పంపిణీ చేస్తుంది అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి మరిన్ని ఉపకరణాలు రాబోయే రోజులలో దశల వారిగా అందచేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే దివ్యాంగులకు 6,000 రూపాయల ఆసరా పెన్షన్ లు అందచేయడం జరిగుతుంది అని అన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, సదరం సర్టిఫికెట్ ల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, నాయకులు ,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమ పోరాట యోధుడు శ్రీకాంత్ చారి

## వర్ధంతి పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : మలిదశ ఉద్యమ పోరాట యోధుడు శ్రీకాంత్ చారి అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కొనియాడారు మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతి పురస్కరించుకొని నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్న సమయంలో ఆనాటి సమైకాంధ్ర పాలకులు ఉద్యమకారులను తీవ్రంగా అణచివేస్తున్న సమయంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ టిఆర్ఎస్వి


నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్ కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ మాజీ సర్పంచులు సంగప్ప రాజు నాయకులు గోపాల్ శివ శంకర్ నాయక్ సర్దార్ నాయక్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ తీరుతో గురుకుల వ్యవస్థ నిర్వీర్యం

## : బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల హరిబాబు

బెజ్జంకి,సూర్యన్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో గురుకులాల విద్యా వ్యవస్థ నిర్వీర్యమై పోయిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల హరిబాబు ఆరోపించారు.గురుకుల బాట కార్యక్రమాలలో భాగంగా మంగళవారం స్థానిక బిఆర్ఎస్వీ నాయకులతో కలిసి మండలంలోని కేజీబీవీ,ఆదర్శ విద్యాలయాలను సందర్శించారు.వసతుల తీరును పరిశీలించి విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ బారిన పడి అనేక మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారని వాపోయారు.ఇప్పటికైనా ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే సహించబోమని బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.బీఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బిగుల్ల దుర్గ సుదర్శన్,రాష్ట్ర నాయకులు హరీష్ వర్మ, తూర్పాటి భూపతి రాజ్,చింతల కౌశిక్,కాత్రేవుల అజయ్,ఎం.డి ఇమ్రాన్,నరేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం


బెజ్జంకి,సూర్యన్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో అయన మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు,420 హామీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఏడాది గడుస్తున్న అమలు చేయడం లేదన్నారు.ఇప్పటికీ పూర్తిస్థాయిలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాలేదని,వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి సన్న వడ్లకు మాత్రమే అంటూ రైతులను మోసం చేసిందన్నారు.బోనస్ పేరిట రైతు భరోసా ఎగనామం పెడుతుందని మోసపూరిత హామీలు ఇచ్చి నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు.దిలావర్ పూర్ లో విత్తనాలు పరిశ్రమలు రద్దు చేసిన ప్రభుత్వం గుగ్గిళ్ళ శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమను బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి,మాజీ ఏఎంసీ చైర్మన్ హన్మండ్ల లక్ష్మారెడ్డి,బిగుల్ల మోహన్, సుదర్శన్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మహిళల రక్షణ చట్టల గురించి అవగాహన

## తొగుట సిఐ లతీఫ్

తోగుట, మేజర్ న్యూస్ : పిల్లలు చదవడానికి తల్లిదండ్రులు చేస్తున్న చదువుపై శ్రద్ధ వహించాలని తొగుట సిఐ లతీఫ్ అన్నారు . మండల పరిధిలోని వెంకటరావుపేట విద్యార్థిని విద్యార్థులకు చట్టాలు. యాంటీ హ్యూమెన్. ట్రాఫింగ్.సైబర్ నేరాలు. నూతన చట్టాల కోసం అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ కీలకం జీవితంలో మళ్ళీ ఎప్పుడు ఇలాంటి సమయం రాదని. చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు.మహిళలుపిల్లలు ఎవరితో తో టైనా హిసంకు హేళనగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు స్నేహితులకు చెప్పుకోవాలన్నారు. లేనిపక్షంలో దయాల్ 100 కాల్ చేసి. తక్షణ. పోలీస్ సాయం పొందాలన్నారు. వెంటనే పిటిషన్ వాట్సాప్ నెంబర్


8712667343. మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667535. కోరారు. అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రవికాంత్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక మాతా అభిషేకం


కొల్చారం మేజర్ న్యూస్: ఆది శక్తి పరాశక్తి అయినా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని కరంట్ ఉమా రాజగౌడ్ దంపతులు కోరుకున్నారు. అమ్మ ను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 50 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రకాష్ పంతులు వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నాగభూషణం,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్,శివకుమార్ స్వామి ,అనిల్,పాపగౌడ్,కిరణ్ గౌడ్ , చిన్న రాములు,నర్సిములు,నాగరాజు, పాండ్ర వెంకటేశం, అంజయ్య, చంటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలు అభినందనీయం


బెజ్జంకి,సూర్యన్యూస్: గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవలు అభినందనీయమని ట్రస్ట్ సభ్యుడు జితేందర్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రేగులపల్లి అనుబంధ గ్రామం మల్లం చెరువులో గామ ఫౌండేషన్ చారిటబుల్ ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులతో పాటు1000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తుందని జితేందర్ తెలిపారు.శ్రీనివాస్, మల్లేశం,రాజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కొలేక అక్రమ కేసులా..?

## మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ


జహీరాబాద్ మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుపై అక్రమ కేసు నమోదు చేయడం అప్రజాస్వామికమని జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందని, కేసులకు భయపడేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుట్లకు భయపడేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే హరీష్ రావు పై కేసు పెట్టిందని ఎన్ని కేసులు పెట్టిన ఆరు గ్యారంటీలు వంద శాతం అమలు అయ్యేవరకు మిమ్మల్ని ప్రజా క్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని ప్రజలు మిమ్మల్ని శిక్షించడం ఖాయం అని పేర్కొన్నారు.

# తూప్రాన్ లో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ దినోత్సవ

## తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ


తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం పురపాలక సంఘం పరిధిలో తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ,ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యూటీ పార్లర్ ను ప్రారంభించడం జరిగింది. కాగా తూప్రాన్ మున్సిపాలిటీకి చెందిన మహిళా సంఘాల సభ్యులకు స్వయం ఉపాధి కొరకు 17 యూనిట్లు మంజూరు అయినట్లు తెలుస్తోంది. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో చాలా మహిళా సంఘాలు ఉండగా, కేవలం కొంతమందినే ఏ విధంగా ఎంపిక చేశారో సంబంధిత శాఖ అధికారులు సరిగా వివరణ ఇవ్వలేకపోతున్నారు. అనంతరం, పురపాలక సంఘ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదుపరి మున్సిపల్ కార్మికులకు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి మున్సిపల్ సిబ్బందికి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్ట్రీట్ వెండర్ చెక్కు మరియు బ్యాంకులికేట్ చెక్కును లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది, తదనంతరం మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా, శ్రీశైలం గౌడ్, జిన్న భగవాన్ రెడ్డి, కుమ్మరి రఘుపతి, రవీందర్ రెడ్డి బాణాపురం రాజు, మామిడి వెంకటేశం ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేత మహేందర్ రెడ్డి, దీపక్ రెడ్డి,నాగరాజ్ గౌడ్ చిట్టిమిల అనిల్, ఎండి ఉమార్, దుర్గం నాగేష్, విక్టల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జింక మల్లేశం, తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్పోర్ట్స్ హాస్టల్లు పునరుద్ధరణకు చర్యలు : స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి



సంగారెడ్డి మెజార్ న్యూస్ : రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు అనుసంధానంగా ప్రజా కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటుంన్నారని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు . ప్రజాపాల విజయ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి అంబేద్కర్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో మంగళవారం అర్బన్ డే కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, టి జి ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలుకు ప్రజల సహకారం తో ముందుకెళ్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. – యువతకు నిరుద్యోగులకు 50 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత భారతదేశంలో ఈ రాష్ట్రానికి తప్ప ఎక్కడా లేదని పేర్కొన్నారు .గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో లక్ష పైగా ఉద్యోగాలు ఇవ్వలేకపోయారన్నారు. –నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 52 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ 4000 రూపాయల పింఛన్లను కూడా అతి త్వరలో నే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు . టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏడు లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మీద 7 లక్షల కోట్లకు, ఒక సంవత్సరానికి కట్టిన కిస్తూ 60 వేల కోట్ల రూపాయలన్నారు. ఒకవేళ అవే గనుక మిగిలి ఉంటె ఈవేళ మహిళలకు ఇచ్చేటువంటి 2500 పథకం, అయిపోతుండే అదేవిధంగా 4000 రూపాయల పింఛన్ కూడా పూర్తవుతా ఉండే, దాంతోపాటు ఇంకా ఎన్నో పథకాలు అమలై ఏది ఉందేదన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు కిస్తీ రూపంలో రేవంత్ రెడ్డి సర్కారు చెల్లిస్తుందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాం సంవత్సరంలోపే రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. అలాగే వచ్చేయడాదిలో 7500 రుణమాఫీ చేయబోతున్నామన్నారు. పేద విద్యార్థులకు ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూలను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని అన్నారు . గత పది సంవత్సరాలలో స్పోర్ట్స్ అనేదే లేకుండా గత పాలకులు చేశారన్నారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. –స్పోర్ట్స్ స్కూల్ లను తీసుకురాబోతున్నామని, స్పోర్ట్స్ అకాడమీలను పెంచుతున్నామని అన్నారు. –స్పోర్ట్స్ హాస్టల్లో కూడా పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నామన్నారు. టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ... పాడిపంటల్లాగానే ప్రభుత్వ పథకాలు ఇంటింటికి వస్తున్నందున ప్రతి ఇంటా ప్రజాపాలన విజయోత్సవాలు ఒక పండుగలా జరుపుకోవాలని అన్నారు . మహిళ ఆర్థికంగా ఎదిగితేనే ఇల్లు ,ఊరు ,దేశం బాగుపడుతుందన్నారు . ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఇచ్చే విధంగా



ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వంపై చెప్పుడు మాటలు వినవద్దని అన్నారు. మహిళా సంఘాలకు తోడ్పాడునందించే విధంగా ప్రభుత్వం పథకాలను రూపొందించింది అన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ... కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పం రాష్ట్ర ప్రభుత్వానిది అందుకు అనుగుణంగా మహిళలు సొంతంగా వ్యాపార యూనిట్స్ లను నెలకొల్పి అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మహిళలు ముందుకు వచ్చి ఇందిరా మహిళా శక్తి పథకం కింద యూనిట్స్ నెలకొల్పి ఉపాధి పొందాలన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా శక్తి గ్రూపులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పట్టణం అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ తోడ్పాటున అందించాలని అన్నారు . పట్టణ పట్టణాన్ని శుభ్రంగా ఉంచే విధంగా సహకరించాలని పట్టణంలో పచ్చదనం అభివృద్ధి పరచడంలో ప్రజలు తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకం కింద 8 గ్రూపులకు రెండు కోట్ల పాయలను , 24 మంది వీధి వ్యాపారులకు ఐదు లక్షల రూపాయల చెక్కులను అందించారు. ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులను సన్మానించారు, మహిళా శక్తి సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్, వార్డ్ కౌన్సిలర్లు, మహిళా శక్తి సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ లో అలిండియా మొదటి ర్యాంకర్ దివ్యంగురాలే కలెక్టర్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..., జిల్లా కేంద్రంలోని మెదక్ స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ మహేందర్, జిల్లా సివిల్ కోర్టు జడ్జి జితేందర్, అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డి డబ్ల్యూ స్వరూప, డిపిఆర్ఓ రామచంద్ర రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్లి ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, వేడుకలను ప్రారంభించారుఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్లి మాట్లాడుతూ.. అందరూ కలిసి మెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి అనే థీమ్ తో ఈ 2024 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. దివ్యాంగులుగా పుట్టడం లోపం కాదు.. అదృష్టంలిఅని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం – 2016 ప్రకారం వైకల్య లక్షణాలు 5 నుంచి 21 కి పెంపులి చేసినట్లు వివరించారుఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ప్రత్యేక సీట్ సౌకర్యం కల్పించడంతోపాటు, మెదక్, నర్సాపూర్ బస్టాండ్లలో వారికి ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసేందుకు దివ్యాంగులందరికీ అందరికీ తెలిసేలా నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేసేలా సంబంధిత ఆర్టీసీ డిఎం తో సంప్రదించి చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ నందు %+%–32 ఆఫీసులో దివ్యాంగులకు వయోవృద్ధులకు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు ఎవరూ ఇబ్బంది పడకుండా వీరికి ప్రత్యేక వీల్ చైర్ తోపాటు ప్రత్యేక రాంపులు ఏర్పాటు చేసి వారు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సర్వే జిల్లాలో కొనసాగుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో వారికున్న రిజర్వేషన్ ప్రకారం ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అలాగే జిల్లాలో అన్ని మండలాల్లో ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయాల్లో వికలాంగుల సౌకర్యాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి స్వరూపను ఆదేశించారు. దివ్యాంగుల హక్కుల చట్టం – 2016 ప్రకారం 5



వైకల్యాల నుంచి 21 వైకల్య లక్షణాలకు పెరిగాయాన్నారు. దీంతో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .చెప్పేదే చేయాలి చేసేదే ఆచరించాలి అనే నినాదంతో మనం చనిపోయిన కూడా మన అవయవాలు దానం చేయడం వల్ల వేరొకరికి ప్రాణం నిలబడుతుందంటే అవయవ దానంపై ముందుండాలన్నారు. జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ దివ్యాంగులకు సమాన న్యాయం సమాన అవకాశాలు కల్పించేలా వారికున్న చట్టాలకతీతంగా దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వైకల్యం అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చిందని, దివ్యాంగులందరూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, చెప్పారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ పనిదినాల్లో పనిచేసిన దివ్యాంగులైన కూలీలకు ప్రశంసాపత్రాలతో కండువాతో సత్కరించారు. అలాగే రాష్ట్ర, జిల్లాస్థాయిలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా, ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. దివ్యాంగులను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఉత్తమ సేవలు అందిస్తున్న పంచాయతీ సెక్రటరీలకు ప్రశంసా పత్రాల అందించారు. మెదక్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు ముఖ్య అతిథులు పంపిణీ చేశారు

## పరామర్శ



నిజాంపేట్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ మిరాన్ పెట్ గ్రామానికి చెందిన అన్నారావు తండ్రి గంగారాం ఇటీవల చనిపోయిన విషయం తెలుసుకొని మంగళవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్ మాజీ సర్పంచ్లు శ్యామ్ రవి నాయకులు నారాయణ కుర్మా సాయిలు కుమ్మరి లక్ష్మయ్య భీమయ్య తదితరులు పాల్గొన్నారు

## హుండీ దొంగలను పట్టుకున్న చేర్యాల పోలీసులు




చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలోని కనకదుర్గ మాత ఆలయంలో నవంబర్ 30 న శనివారం రాత్రి దొంగతనం చేసి హుండీని దొంగిలించుకుని పోయిన దొంగలను చేర్యాల పోలీస్ లు పట్టుకున్నారు. నిందితులు

1) త్రిదండి పని అనిల్ S/o సుదర్శన్ R/o హనుమంతుల పేట గ్రామం, పెద్దపల్లి మండలం, జిల్లా

2) పైడి అజయ్ S/o సతీష్ R/o హనుమంతుల పేట గ్రామం, పెద్దపల్లి మండలం, జిల్లా

గా గుర్తించి వారిని పట్టుకుని ఈరోజు ఉదయం రిమాండ్ కు పంపించనైనది.

### జీరో పెర్సెంట్ ప్లాస్టిక్ ఎకాలాస్టిక్ ప్రొడక్ట్స్ స్టోర్ ప్రారంభించిన చైర్ పర్సన్

### - పూరపాలక చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో 4 వార్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హైస్కూల్ ఎదురుగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర జీరోక్స్ అండ్ స్టేషనరీ లో జీరో పెర్సెంట్ ప్లాస్టిక్ ఎకాలాస్టిక్ ప్రొడక్ట్స్ స్టోర్ ని ఈరోజు మంగళవారం నాడు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ పురపాలక సంఘం చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్ మరియు వైస్ చైర్మన్ చింతా గోపాల్, పురపాలక సంఘ కమిషనర్, ఉమా, సంగారెడ్డి జిల్లా డిఎంసీ మల్లీశ్వరి మెప్మా అధికారులు సదాశివపేట పురపాలక సంఘ మెప్మా విభాగం ఆర్పీలు సమాఖ్య సభ్యులు పురపాలక సంఘం స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. జీరో పెర్సెంట్ కవర్లు వాడండి పర్యావరణాన్ని కాపాడండి. స్వచ్ సదాశివపేట – స్వచ్ తెలంగాణ..